మహిళలకు పురుషులతో పాటు సమానంగా ఆస్తిహక్కు కల్పించాలని వేదికపై 500 మందితో జరిగిన మహిళల సభలో ప్రసంగించిన వక్తలు డిమాండ్ చేశారు.

30 వ స్వాతంత్ర్య వార్షికోత్సవ వందనంగా స్థానిక మున్సిపల్ స్టేడియంలో వట్టణ మహిళా సమాఖ్య భారత మహిళా మండలి మరో 18 మహిళా సంస్థల ఆధ్వర్యాన వనరు, బహిరంగసభలు జరిగాయి. ఇందులో వివిధ ప్రస్థానాలకు చెందిన మహిళా వక్తలు ప్రసంగిస్తూ పై డిమాండు చేశారు. సభకు స్వాతంత్ర్యసమరయోధురాలు శ్రీమతి గోవరాజు సరస్వతి అధ్యక్షత వహించారు.

కోస్తాజిల్లాల అభివృద్ధిబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి భవనం జయప్రద బహిరంగసభను ప్రారంభించారు జన్మతః పురుషులతో పాటు ఆస్తి హక్కు రావాలని, అప్పుడే స్త్రీలకు ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తుందని అన్నారు ఆర్థిక స్వాతంత్ర్యం లభించినవుడే ఆత్మ విశ్వాసం కలుగుతుందని అన్నారు. స్త్రీలకు ఉద్యోగాలలో ప్రత్యేక కేటాయింపులు కావాలని కోరారు

స్వాతంత్ర్యానంతరం మహిళల అభివృద్ధి కొరకు కొన్ని చట్టాలు చేయబడ్డాయని వాటి అమలుకు కృషి చేయాలని అన్నారు. కేవలం చట్టాల అమలు ద్వారానే సమస్యలు పరిష్కారం కావని సామాజిక ఉద్యమం అవసరమని స్పష్టం చేశారు స్త్రీలు ద్వంద్వ ఆలోచనకు వ్యక్తి చెప్పాలని కోరారు కలలో పురుషులను, స్త్రీలను వేర్వేరుగా చూసే ధోరణికి స్వస్తి చెప్పాలన్నారు.

హక్కులు కోరే మహిళలు సమాజం కోసం తమ వంతుగా నిర్వహించే కర్తవ్యాన్ని గూర్చి ఆలోచించాలని శ్రీమతి జయ పద కోరారు. ఆత్మగౌరవాలైన స్త్రీలు చదువులేని స్త్రీలకు చదువు చెప్పాలని గ్రామీణ మహిళలను ఉత్తేజితులను చేయాలని కోరారు.

శ్రీమతి ఫరూకీ

భారత జాతీయ మహిళా సమాఖ్య వదాన కార్యదర్శి శ్రీమతి విమలా ఫరూకీ వందే మాతరం పాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహిళలు, దేశాన్ని సంపన్న వంతంగా చేసేపోరాటంలో పాల్గొనాలనిపిలుపునిచ్చారు.

స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం ద్వారా సమాన హక్కులకోసం పోరాడే హక్కును సాధించుకున్నాం. నేటికీ మహిళలకు పురుషులతో బాటుగా సమాన హక్కులు లభించలేదు ఈ హక్కులను సాధించుకోవాలంటే మహిళలు ఉద్యమాలతో పాల్గొనాలి

దేశంలో నేటికీ అంటరానితనం, కుల, మత వివక్షతలు అధికారికంగా వున్నాయి. శ్రీ పురుషుల అంతరాలు కూడా వీటిలో అంతర్భాగంగా వేళ్ళూనాయి అంటరానితనం, కులమత వివక్షతల నిర్మూలనలో భాగంగానే మన సమస్యలు పరిష్కరించడ జరుగాయి అందుకు వాటి నిర్మూలనకు ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు

స్వాతంత్ర్యానంతరం బహుభార్యాత్వ రద్దు చట్టం, పారమత్వ హక్కు, దత్త హక్కులు సాధించుకున్నాం. అయితే వీటి వల్ల లభించిన ప్రయోజనాలు పరిమితంగానే వున్నాయి వంటాబ్‌లాంటి రాష్ట్రాలలో వీటిలో కొన్నింటికి ప్రమాదం ఏర్పడింది. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వందనంగా సాధించుకున్న పరిమిత ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి పూనుకోవాలి దీనితో పాటుసమానఆస్తిహక్కు అధికసాధన అవకాశాలలాంటి హక్కుల సాధనకు సమైక్యంగా కృషి చేయాలనికోరారు.

మహిళకు తమ వ్యక్తిగత, కుటుంబ ప్రయోజనాలు సాధించుకోవటం దేశ ప్రయోజనాలతో ముడిపడివున్నాయని శ్రీమతి ఫరూకీ నొక్కిచెప్పారు

సోషలిజంలోనే ప్రజలకు, స్త్రీలకు సమస్యలు సమూలంగా పరిష్కరించబడతాయని అందుకోసం తమ జీవితాలను అర్పించేందుకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.

శ్రీమతి పరిమళి ప్రసంగిస్తూ స్త్రీలలో కూడ మాదు రాజులు తాము పురుషులతో సమానమని భావించాలని కోరారు కమ్యూనిస్టు మహిళా మండలుల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి వెన్నుపాటి విద్య ప్రసంగిస్తూ స్త్రీ సాంఘిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి సమిష్టి కార్యాచరణ అవసరమనికోరారు. స్వాతంత్ర్యం వచ్చిన 30 సంవత్సరాల తర్వాత కూడ స్త్రీల సమస్యలు నానాటికి అధికం గావడం విచారకరమన్నారు.

భారత మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి కోకా రత్నమాల ప్రసంగిస్తూ మహిళా సంక్షేమ శ్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. శ్రీమతి హేమలత ప్రసంగం ప్రసంగిస్తూ స్త్రీ జీవితం కరవేసాకులలాగున్నదన్నారు శ్రీలు తమ సమస్యల హక్కుల పరిష్కారంకై పోరాడవలసింది పురుషులపై కాదని అన్నారు. ఇరువురు కలసి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. కర్ణాటక వంశ పేపకురాలు శ్రీమతి సుజాత ప్రసంగించారు.

ప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జర్ల పరిణాదేవి వేదిక నలంకరించారు ప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యదర్శి కుమారి తుండ రాజకుమారి స్వాగతం చెప్పారు వట్టణ మహిళాసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి తలసాని రత్నకుమారి వందన సమర్పణ చేశారు.

చర్చ

"స్త్రీల సమస్యలు. పరిష్కారం" అన్న అంశంపై బహిరంగసభ ముందు చర్చ జరిగింది. శ్రీమతి జ్యోత్స్నభట్ల సుబ్బమ్మ, డాక్టర్ లలితాదేవి, శ్రీమతి యస్ వీరరాఘమ్మ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. శ్రీమతి సుబ్బమ్మ ప్రారంభంలో పదమ్ము లక్ష్యాలను వివరించారు

శ్రీమతి లలితా జోషి చర్చలో పాల్గొంటూ బాలవాడీలను ఏర్పాటు చేయాలని కోరారు ఆర్. టి. సి మహిళా సంఘ కార్యదర్శి శ్రీమతి లీలావతి ప్రసంగిస్తూ తాము నిర్వహిస్తున్న బాలవాడీని గురించి వివరించారు. కమలా నెహ్రూ పండిట్ బాధ్యురాలు శ్రీమతి నాగేశ్వరమ్మ ప్రసంగిస్తూ స్త్రీలలో ఆత్మస్థైర్యం పోవాలని, వారిలో మార్పు రావాలని కోరారు

విజయవాడ రిక్రియేషన్ క్లబ్ బాధ్యురాలు శ్రీమతి జడ్జాయమ్మ ప్రసంగిస్తూ శ్రీక పేరల్లో వంశాభివృద్ధి కోసం మహిళలకృషి చేయాలన్నారు రాష్ట్ర మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యురాలు ఏ హైమావతి ప్రసంగిస్తూ మహిళలు అర్థదిక్కులు నిర్మాణాత్మకంగా వున్నారని, వారిని చైతన్యవంతులుగా చేయటం ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు శ్రీమతి యస్ మనోరమ ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం ముఖ్యోద్దేశ్యం అందరకూ సమాన అవకాశాలు అన్నిందిలో వుండటం, ఆర్థికంగా సమస్యలు లేకపోవటం అన్నారు.

"స్త్రీ ధనం మాకొద్దు"

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 11

"వసుపు, కుంకుమ"ఆ పేరుతో తనకుకొంతఆస్తి యివ్వవద్దని వేదికపై జరిగిన మహిళా సదస్సులో ప్రసంగించిన మహిళా వక్తలు కోరారు.

పురుషులతో సమానంగా జన్మహక్కు లభించే హక్కుగానే ఆస్తి యివ్వాలని వారు డిమాండ్ చేశారు

మహిళలు ఆస్తికొరకు కొన్ని విలువలను విస్మరించటాన్ని ఒక వక్త నిశితంగా విమర్శించారు పూరగిక్ష పరిమితి చట్టం క్రింద ఆస్తిపోతుందని కొందరు విడాకులు తీసుకోవటాన్ని ఒకవక్త యీ సందర్భంగా ప్రస్తావించారు.

వాలంటే మహిళలు ఉద్యమాలతో పాల్గొనాలి

దేశంలో నేటికీ అంటరానితనం, కుల, మత వివక్షతలు అధికారికంగా వున్నాయి. శ్రీ పురుషుల అంతరాలు కూడా వీటిలో అంతర్భాగంగా వేళ్ళూనాయి అంటరానితనం, కులమత వివక్షతల నిర్మూలనలో భాగంగానే మన సమస్యలు పరిష్కరించడ జరుగాయి అందుకు వాటి నిర్మూలనకు ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు

స్వాతంత్ర్యానంతరం బహుభార్యాత్వ రద్దు చట్టం, పారమత్వ హక్కు, దత్త హక్కులు సాధించుకున్నాం. అయితే వీటి వల్ల లభించిన ప్రయోజనాలు పరిమితంగానే వున్నాయి వంటాబ్‌లాంటి రాష్ట్రాలలో వీటిలో కొన్నింటికి ప్రమాదం ఏర్పడింది. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వందనంగా సాధించుకున్న పరిమిత ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి పూనుకోవాలి దీనితో పాటుసమానఆస్తిహక్కు అధికసాధన అవకాశాలలాంటి హక్కుల సాధనకు సమైక్యంగా కృషి చేయాలనికోరారు.

మహిళకు తమ వ్యక్తిగత, కుటుంబ ప్రయోజనాలు సాధించుకోవటం దేశ ప్రయోజనాలతో ముడిపడివున్నాయని శ్రీమతి ఫరూకీ నొక్కిచెప్పారు

సోషలిజంలోనే ప్రజలకు, స్త్రీలకు సమస్యలు సమూలంగా పరిష్కరించబడతాయని అందుకోసం తమ జీవితాలను అర్పించేందుకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.

శ్రీమతి పరిమళి ప్రసంగిస్తూ స్త్రీలలో కూడ మాదు రాజులు తాము పురుషులతో సమానమని భావించాలని కోరారు కమ్యూనిస్టు మహిళా మండలుల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి వెన్నుపాటి విద్య ప్రసంగిస్తూ స్త్రీ సాంఘిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి సమిష్టి కార్యాచరణ అవసరమనికోరారు. స్వాతంత్ర్యం వచ్చిన 30 సంవత్సరాల తర్వాత కూడ స్త్రీల సమస్యలు నానాటికి అధికం గావడం విచారకరమన్నారు.

భారత మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి కోకా రత్నమాల ప్రసంగిస్తూ మహిళా సంక్షేమ శ్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. శ్రీమతి హేమలత ప్రసంగం ప్రసంగిస్తూ స్త్రీలు జీవితం కరవేసాకులలాగున్నదన్నారు శ్రీలు తమ సమస్యల హక్కుల పరిష్కారంకై పోరాడవలసింది పురుషులపై కాదని అన్నారు. ఇరువురు కలసి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. కర్ణాటక వంశ పేపకురాలు శ్రీమతి సుజాత ప్రసంగించారు.

ప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జర్ల పరిణాదేవి వేదిక నలంకరించారు ప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యదర్శి కుమారి తుండ రాజకుమారి స్వాగతం చెప్పారు వట్టణ మహిళాసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి తలసాని రత్నకుమారి వందన సమర్పణ చేశారు.

13వ తేదీన సదస్సు

విజయవాడ, ఆగస్టు 11

ముగా కార్మిక సంఘాలకు సంఘీభావంగా స్థానిక హనుమంతరాయ గ్రంథాలయంలో యీ నెల 13వ తేదీ సాయంత్రం గం. 6 30లకు ఒక సదస్సు జరుగుతుంది.

ఈ సదస్సులో కార్మిక సంఘాల ఉద్యోగుల అసోసియేషన్లు ప్రజాసంఘాలలో వివిధ వరాల ప్రముఖులు, విద్యార్థి యువజన సంఘాలు, పుర ప్రముఖులు పాల్గొంటారు నిటి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ యం. యు భాస్కరరావు, ఏ ఐ టి యు విజయవాడ కాల కార్యదర్శి శ్రీ దివాకర్, ఐ యన్ టి యు సి. వట్టణ కాల కార్యదర్శి శ్రీ మద్దాలి శంకరరావు ఒక ప్రకటనలో యీవిషయాన్ని తెలిపారు. ఈ నెల 9న జరిగిన పంపిణీదార ప్రదర్శన, బహిరంగ సభలలో పాల్గొన్నవారికి కృతజ్ఞతలు తెలిపారు.

గుంటూరు - విజయవాడల మధ్య 5 వేల గృహాల నిర్మాణ పథకం

మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు వెల్లడి

మంగళగిరి, ఆగస్టు 10

గుంటూరు - విజయవాడల మధ్య 5వేల గృహాలు నిర్మించేందుకు పథకం తయారు చేయబడుతున్నదని మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడిక్కడ తెలియచేశారు

ఈ విషయమై ఢిల్లీ హౌసింగ్ బోర్డుతో సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు

రు 3 లక్షల వ్యయంతో నిర్మించిన గోరి గోపాలరావు మున్సిపల్ మార్కెట్టు భవనాలకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

సభకు మున్సిపల్ కౌన్సిల్‌మాజీ చైర్మన్ శ్రీ గోరిగోపాలరావు అధ్యక్షత వహించారు.

మునిసిపాలిటీ వైస్ చైర్మన్ ఆసీనులు శ్రీ ఏ. సూర్యనారాయణ మంత్రికి స్వాగతం చెప్పి వేదికపైకి ఆహ్వానించారు.

వట్టి హెల్త్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ప్రేమానందం, విజయవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసీనులు శ్రీ యస్. లక్ష్మీనారాయణ గుంటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసీనులు శ్రీ ఏ రాజేశ్వరరావు వేదికపైన ఆసీనులయ్యారు.

సభలో మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు మాట్లాడుతూ విజయవాడ గుంటూరు, తెనాలి, వట్టిపాల మధ్య జాతీయ రహదారి మీదవున్న మంగళగిరికి మంచి భవిష్యత్తు వున్నదని, స్వయం కృషితో పారిశ్రామిక నిర్మాణానికి ప్రయత్నించే ఉత్సాహవంతులున్న ఈ ప్రాంతం, త్వరలో పారిశ్రామికంగా మంచి అభివృద్ధి సాధించగలదని అన్నారు.

ఈ ప్రాంతం ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చెందటానికి కార్పొరేషన్‌గా ఏర్పడటం అవసరం. ఇది త్వరలో జరుగుతుందని ఆశించుతున్నాను. కర్నూలుకర్నూల్లి ధ్వార్వర్ మధ్య దూరం 14 మైళ్ళు వుంది. ఈ రెంటిని కలిపి కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసినందువల్ల మంచి అభివృద్ధి జరిగింది అట్లాగే విజయవాడ - గుంటూరు కలిపి కార్పొరేషన్‌గా ఏర్పడితే హైదరాబాద్ తర్వాత రెండవ మహా పట్టంగా రూపొందుతుందని అన్నారు.

విజయవాడ, గుంటూరు, తెనాలి పట్టణాల మధ్య పర్యూబ్ట్ రైలు నడపటానికి ఆర్ చేసలు జరుగుతున్నవని తెలిపారు.

మంగళగిరి మంచినీటి సమస్య పూర్తి పరిష్కారానికి మరొక పది లక్షల రూపాయలు అర్జు అవుతుందని, ఈ గ్రాంటు మంజూరు చేయవలసిందని మున్సిపాలిటీ కోరిన కోర్కెకు సమాధానం చెబుతూ, వ్యక్తులైన సంస్థలైనా తీసుకున్న అప్పు త్వరలో అనుకున్న పద్ధతిలో తీర్చితే తిరిగి అప్పు పుట్టడం తేలికగావుంటుందనిఅన్నారు

మంగళగిరి మంచినీటి సమస్య గురించి చెబుతూ ఈ పట్టణం భవిష్యత్తులో చెందగల అభివృద్ధిని దృష్టిలోపెట్టుకొని ఈ సమస్య పరిశీలించాలని, గుంటూరు ఛానల్ నుంచి నీరు పల్లయిగల మార్గాలు గురించి ఆలోచించాలని మంత్రి అన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసీనులు శ్రీ ఏ సూర్యనారాయణ వందన సమర్పణతో సభ ముగిసింది.

తార్కుండే సూచన

హైదరాబాద్, ఆగస్టు 11

నక్సలైట్లపై అత్యాచారాల విషయంలో విచారణకు నియమించిన జస్టిస్ భార్గవ కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి కూడా సమర్పించాలని జస్టిస్ శ్రీ భార్గవకు సూచించినట్లు శ్రీ తార్కుండే తెలిపారు.

హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నేటి సాయంత్రం జరిగిన "పాత్రికేయులతో గోష్ఠి" సమావేశంలో అనేక ప్రశ్నలకు జవాబిస్తూ ఆయన పై విషయము తెలిపారు.

భార్గవ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన దృష్యా కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తుందనిఅన్నారు ఆ నివేదిక పై చర్య తీసుకోవడం తీసుకోకపోవడం రాష్ట్ర ప్రభుత్వ ఇష్టానుసారాలపై ఆధారపడివుంటుంది గదా అన్న ప్రశ్నకు శ్రీ తార్కుండే జవాబిస్తూ కేంద్రం ఈ విషయమై ఎంతో ఆసక్తితో వుందని, ఒకవేళ అదే పరిస్థితి ఎర్పడితే ఆ నివేదిక ఆధారంగా కేంద్రమే చర్యలు తీసుకొనవచ్చు ప్రయత్నించకపోవచ్చని శ్రీ తార్కుండే అభిప్రాయపడ్డారు.

కేంద్రానికి కూడా నివేదిక సమర్పించాలన్నప్పుడు సూచనను తప్పక పరిశీలిస్తానని శ్రీ భార్గవ హామీయిచ్చినట్లుకూడతార్కుండే తెల్పారు.

ఈ భార్గవ కమిషన్ చాలా కొత్తదృక్పథంతో ఎర్పరుతబడిందని పాఠారణముగా విచారణకు సాక్ష్యాలను సేకరించే పని అంతా కమిషన్ చేయాలి, కాని ఈసందర్భంలో మా తరం అభ్యర్థనను తీసుకు రావడంలో అనధికార సంస్థలే బాధ్యత వహించాల్సి వస్తుంది కమిషన్‌కు సాయపడేందుకు ప్రభుత్వం నియమించిన న్యాయవాదులు పత్రికావాళ్ళకు మద్దతుగా వుండే విషయాలపైనే ఆసక్తి చూపుతారు అని ఆయన అన్నారు.

జస్టిస్ నారాయణ్ చే నియమించబడిన తమ కమిషన్ పూర్తి నివేదికలను, పూర్తి వివరాలు, పత్రసంకలనం బాధ్యులైన పోలీసు అధికారుల పేర్లతో సహా అప్పిస్తే కేంద్రానికి సమర్పించినట్లు శ్రీ తార్కుండే తెలిపారు.

ఒక ప్రశ్నకు ఆయన జవాబిస్తూ తాము విచారణ జరిపిన సందర్భంలో దాదాపు 20 మంది పోలీసు అధికారులకు బాధ్యతవుందని, వారి పేర్లను తమ నివేదికలో తెలిపామన్నారు. ఆ అధికారుల స్థానాలు ఇక ఏ ఇతర వివరాలు చెప్పడానికి ఆయన తిరస్కరించారు.

మీరు కేంద్రానికి వివరాలు ఇచ్చారు గదా. అని రాష్ట్ర వ్యవహారాలకు పోలీసు శాఖకు తెలియకుండా వుంటాయా అని ప్రశ్నించగా మొదటి నివేదికను తాని స్వయంగా హోం మంత్రి శ్రీ జలగం నిర్మలకు సమర్పించానని, మిగిలిన రెండు నివేదికలను కూడా తమ కమిషన్ సభ్యులు శ్రీ జస్టిస్ సింగ్ కే సమర్పించారనితెలిపారు ఆ వివరాలు బయట పెట్టకూడదన్న షరతుపై కేంద్ర హోంమంత్రితండి వాజ్పాయి సమర్పించామని అన్నారు. ఆ వివరాలు బయటకువస్తే రికార్డులు తారుమారు చేయడానికి అవకాశముంటుందనే ఉద్దేశ్యంతోనే రహస్యంగావుంచామని వాటిని భార్గవ కమిషన్‌కు తాము సమీప భవిష్యత్తులో సమర్పిస్తామని అన్నారు.

తమ కమిషన్ నివేదికలను పత్రికల్లో వచ్చిన ఇహాక ప్రచారంవల్లనే, తగు ప్రజాభిప్రాయంవల్లనే భార్గవ కమిషన్ నియామకం జరిగిందని తాము భావిస్తున్నామన్నారు.

విజయవాడలో

విజయవాడ, ఆగస్టు 11

ఆంధ్ర వదేశ్ బ్యాంకుఎంప్లాయీస్ ఫెడరేషన్ విజయవుపై పోరాట కార్యక్రమంలో భాగంగా స్థానిక బ్యాంకు ఉద్యోగులు నేడు యిక్కడ ప్రదర్శన, వభ నిర్వహించారు.

పాతబస్తీలోని పెంటర్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి హనుమంతరాయ గ్రంథాలయం వరకు ప్రదర్శన జరిగింది.

గ్రంథాలయంలో బ్యాంకు ఉద్యోగుల నాయకుడు శ్రీ అప్పుమిల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది, సి ఐ టియు అధ్యక్షులు శ్రీ వస్సా సత్యనారాయణ, ఎ పి. టి యు కార్యదర్శి శ్రీ వెల్లంకి సుబ్బారావు ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ చి రా వా రావు, యన్. జి. ఓ వా యు కు డు శ్రీ టి దాలినాయుడు ప్రసంగిస్తూ బ్యాంకు ఉద్యోగులకు సంఘీభావాన్ని ప్రకటించారు. ప్రారంభంలో శ్రీ వి. వెంకటేశ్వరరావు ఆందోళన కార్యక్రమాన్ని వివరించారు. శ్రీ బి. ప్రభాకరరావు వందన సమర్పణ చేశారు.

కర్నూలులో

అఖిలభారత బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ విజయవుసమరించి నెలు కర్నూలులో బ్యాంకు ఉద్యోగులు ప్రదర్శన జరిపారు

ప్రధాన వీధులగుండా సాగిన ఈ వదర్శనలో ఎల్ ఐ సి ఎంపాయీస్, టీచర్లు, మున్సిపల్ ఆర్ టి సి కార్మికులు తుంగభద్ర ఇండస్ట్రీస్ కార్మికులు ప్రభుత్వ ప్రెస్ కార్మికులు, బ్యాంకు ఎంప్లాయీస్ డిమాండ్లను బలపరుస్తూ పాల్గొన్నారు.

ఆగస్టు 18వ ప్రారంభించనున్న కేంద్ర సహకార బ్యాంకు సిబ్బంది సమ్మెను బలపరుస్తూకూడా వినాదాలు యిచ్చారు మహిళా ఉద్యోగులు ప్రదర్శనలో పాల్గొనడం విశేషం.

ప్రదర్శనఅనంతరంటీచర్స్ గిల్డుహాలులో జరిగిన సభలో బ్యాంకుఎంప్లాయీస్నాయకులు శ్రీయుతులు హార్కుపుల్ రామచంద్రరావు నరసింహారెడ్డి ఇతర ఫెడ్ యూనియన్ నాయకులు ప్రసంగించారు.

మున్సిపల్ వర్కర్స్ నాయకులు శ్రీ రామారావు, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వై. స్వామిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అలమూరులో

ఫెడ్‌యూనియన్ హక్కులనిలా పునరుద్ధరించాలని, వేతనాలను పునర్ వ్యవస్థీకరించాలని, పి. డి యఫ్. మిత్తాలను వెంటనే చెల్లించాలని, బోనస్ ను ప్రకటించాలని కోరుతూ నేడు అలమూరులో బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ ఆధ్వర్యాన ప్రదర్శన జరిగింది.

ఈ ప్రదర్శనలో ఇతర కార్మికులు కూడా పాల్గొన్నారు.

ప్రదర్శన అనంతరం జరిగిన సభకు శ్రీ నారాయణరావు అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు పి ఎ త్యం డె వి వి. సూర్యనారాయణ పి భాస్కరరావు, సి. వెంకటరావు, కె యస్. ఆర్ మూర్తి ప్రసంగించారు.

నెల్లూరులో

నెల్లూరు బ్యాంకు ఎంప్లాయీస్ సమన్వయ కమిటీ ఆధ్వర్యాన నేడు నెల్లూరులో బ్యాంకు ఉద్యోగులు ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనలో ఎల్ ఐ సి. సిబ్బంది ఇతర కార్మిక సంఘాలకు చెందిన వారు కూడా వున్నారు.

సహకార రంగంలోని బ్యాంకుల సిబ్బందికో సహా 200 మంది ప్రదర్శనలో పాల్గొన్నారు

చీరాలలో

బ్యాంకు ఎంప్లాయీస్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యాన నేడు చీరాలలో బ్యాంకు ఉద్యోగులు ప్రదర్శన జరిపారు.

బోనస్ ఇవ్వాలని, వేతనాలు పునర్ వ్యవస్థీకరించాలని ప్రదర్శకులు నినాదాలు ఇచ్చారు.

ఈ నెల 8, 9 తేదీలలో హైదరాబాద్‌లో శ్రీ వి సి పాండే అధ్యక్షతన టుబాకోబోర్డు సమావేశమైన దృశ్యం

వివిధ పట్టణాల్లో బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శనలు

గుంటూరు, ఆగస్టు 11

హక్కుల సాధనకు సమైక్యంగా సమరశీల పోరాటాలు సాగిస్తేనే ఈ ప్రభుత్వం లొంగివస్తుందనీ రామన్న పోరాటాలకు కార్మికవర్గం సన్నద్ధం కావాలనీ నేటి సాయంత్రం ఇక్కడజరిగిన బ్యాంకు ఉద్యోగుల సభలో వక్తలు పిలుపునిచ్చారు

అఖిలభారత బ్యాంకుఉద్యోగుల అసోసియేషన్ పిలుపుమేరకు అంతకుముందు ఉద్యోగులు జరిపిన ప్రదర్శనలు 300మంది పాల్గొన్నారు వేతన పునర్వ్యవస్థీకరణ, బోనస్, ట్రేడ్ యూనియన్ హక్కులపునరుద్ధరణకై వారు డిమాండ్ చేశారు

సెంట్రల్ బ్యాంకునుండి ప్రారంభమైన యీ ప్రదర్శనలో జీవితబీమా ఉద్యోగులు కూడా సంఘీభావంగా పాల్గొన్నారు. యూనియన్ నాయకులు బ్యాంకర్లు చేబూనిన ప్రదర్శకులు ఉత్సాహంగా నినాదాలిచ్చారు

అనంతరం జరిగిన బహిరంగ సభకు బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఏశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ పి. సూర్యనారాయణ ప్రసంగిస్తూ భోపాల్ సభ యిచ్చిన పోరాట కార్యక్రమం వివరించారు.

జీవితబీమా ఉద్యోగుల తరపున శ్రీ వి. మల్లికార్జునరావు, శ్రీ మురళీ దర రావు, రైల్వే కార్మిక ప్రతినిధి శ్రీ అంజనేయులు, ఎ పి. టి. యు పి నాయకులు శ్రీ జి. సూర్యం, రంగి తపాలా ఉద్యోగుల నాయకులు శ్రీ సత్యనారాయణ, జాబ్ కార్మిక యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. జె మోహనరావు, జిల్లా ఎన్. జి. వో. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జి. రమణయ్య, యూనియన్ బ్యాంక్ ఉద్యోగుల ప్రతినిధి శ్రీ కె వి ఎస్ మూర్తి, బరోడా బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ డి పి యస్ అరి. శర్మ ప్రసంగిస్తూ బ్యాంకు ఉద్యోగుల పోరాటానికి సంఘీభావం ప్రకటించారు.

బందరులో

బందరు, ఆగస్టు 11

అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల యూనియన్ పిలుపుమేరకు ఎట్టణ బ్యాంకుఉద్యోగుల సమన్వయ సంఘం ఆ ధ్వర్యాన నేటి సాయంత్రం ఇక్కడ 500 మంది ప్రదర్శన జరిపారు

అన్ని ట్రేడ్ యూనియన్‌లూ ఈ పోరాటానికి మద్దతు తెలిపాయి బ్యాంకు ఉద్యోగుల యూనియన్‌లు రాజకీయవిభేదాలు విస్మరించి బ్యాంకింగ్ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.

ప్రదర్శన అనంతరం ముచ్చులిపేట కళ్యాణమందిరం వద్ద బహిరంగసభ జరిగింది బ్యాంకు ఉద్యోగుల పట్టణ సమన్వయ సంఘం కార్యదర్శి శ్రీ జస్టా కృష్ణమూర్తి అధ్యక్షతవహించారు.

పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ జి వి. మన్నారాయణ శాస్త్రి, యూనైటెడ్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ కార్యదర్శి శ్రీ కె కిడి హనుమంతరావు, డాక్టర్ జస్టా వెంకట రామశాస్త్రి ప్రసంగించారు.

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ సంక్షోభం రాజకీయరంగంలో ప్రతిబింబిస్తోందని, దీన్ని కార్మికవర్గానికి అనుగుణంగా మళ్ళించడానికి సమైక్య పోరాటాలే మార్గమని వారు ఉద్ఘోషించారు.

శ్రీ శ్యామసుందర్ వందన సమర్పణ చేశారు.

విజయవాడలో

విజయవాడ, ఆగస్టు 11

ఆంధ్ర వదేశ్ బ్యాంకుఎంప్లాయీస్ ఫెడరేషన్ విజయవుపై పోరాట కార్యక్రమంలో భాగంగా స్థానిక బ్యాంకు ఉద్యోగులు నేడు యిక్కడ ప్రదర్శన, వభ నిర్వహించారు.

పాతబస్తీలోని పెంటర్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి హనుమంతరాయ గ్రంథాలయం వరకు ప్రదర్శన జరిగింది.

గ్రంథాలయంలో బ్యాంకు ఉద్యోగుల నాయకుడు శ్రీ అప్పుమిల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది, సి ఐ టియు అధ్యక్షులు శ్రీ వస్సా సత్యనారాయణ, ఎ పి. టి యు కార్యదర్శి శ్రీ వెల్లంకి సుబ్బారావు ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు శ్రీ చి రా వా రావు, యన్. జి. ఓ వా యు కు డు శ్రీ టి దాలినాయుడు ప్రసంగిస్తూ బ్యాంకు ఉద్యోగులకు సంఘీభావాన్ని ప్రకటించారు. ప్రారంభంలో శ్రీ వి. వెంకటేశ్వరరావు ఆందోళన కార్యక్రమాన్ని వివరించారు. శ్రీ బి. ప్రభాకరరావు వందన సమర్పణ చేశారు.

కేంద్ర మంత్రివర్గ విస్తరణ

24 మంది స్టేట్ మంత్రుల నియామకం

కేంద్ర మంత్రివర్గాన్ని నేడు విస్తరించారు

ప్రధాని మొరార్జీ సంతకాలపై 24 మంది నూతన స్టేట్ మంత్రులను రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి రాత్రి నియమించారు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

వీరి పోర్టు ఫోలియోలను తర్వాత ప్రకటిస్తారు నూతన మంత్రుల నియామకంతో మంత్రివర్గం సంఖ్య 44 కు పెరిగింది

ప్రస్తుతం శ్రీ మొరార్జీకాక 19 మంది మంత్రులున్నారు అందరికీ కాబినెట్ హోదా వుంది

ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్న మంత్రులు: శ్రీయుతులు యన్ వి అగర్వాల్, శ్రీమతి రెబుకాదేవి జుక్కాల్, అరిఫ్ బేగ

పి.ఎల్.ఒ. పాల్గొనని జెనీవా సమావేశాన్ని బహిష్కరిస్తాం

—సోవియట్ ప్రకటన

మాస్కో, ఆగస్టు 12

పాలస్తీనా విముక్తి సంఘటన పాల్గొనక పోతే తాము జెనీవాసమావేశాన్ని బహిష్కరిస్తామని సోవియట్-యూనియన్ ప్రకటించింది.

ఈ మేరకు సోవియట్ నాయకత్వం పి.యల్.ఒ నాయకులు యాసర్ అరాఫత్‌కు లేఖ వంపించిందని పి.ఎల్.ఒ వర్గాలు ఇక్కడ తెలిపాయి.

ఇక్కడి సోవియట్ రాయబారి అలెగ్జాండర్ రోల్టుకోవ్ ఆ లేఖను అరాఫత్‌కు అందచేశారు.

ఇజ్రాయిల్ వైఖరి: వాన్స్ ప్రకటన

స్వతంత్ర పాలస్తీనా దేశాన్ని గాని, వారి ప్రత్యేక ఆస్తిత్వాన్నిగాని తాము అంగీకరించబోమని ఇజ్రాయిల్ తనకు సన్నిహితురాలని ప్రస్తుతం ఒప్పందంలోనున్న అమెరికా విదేశాంగ మంత్రి సైరస్ వాన్స్ చెప్పారు.

మధ్యప్రాచ్యం సమస్య పరిష్కారానికి తగు చర్చలు ప్రారంభం కావడానికిముందు అనేక విన్నాణి పాయాలను పరిష్కరించవలసి వుందని ఎత్రికా గోష్ఠిలో ఆయన అన్నారు.

అరబ్ ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయిల్ సేనల వైదొలగాలని కోరిన జాన ధృదతా సంఘం తీర్మానం 242 లో పాలస్తీనా సమస్యను కూడా చేర్చేటట్లు మార్పులు చేసేందుకు జరిగే ప్రయత్నాలను తాము నిరుత్సాహ పరుస్తామని అమెరికా విదేశాంగ మంత్రి ఇజ్రాయిల్‌కు హామీ యిచ్చారు.

13.5 బొన్నుల కోడిగ్రుడ్డు

మాస్కో, ఆగస్టు 12

సోవియట్ యూనియన్ కిరిగిజ్ స్థాన్‌లో ఒకకోడిపిట్ట 420 గ్రాములు (13 5 బొన్నులు) కోడి గుడు పెట్టినట్లు అక్కడ తొమ్మిదవ పత్రికపొలం వున్నట్టు టాస్ వార్తాసంస్థ తెలియచేసింది

గ్రుడ్డు పొడవు 14 సెంటీమీటరు 7 సెం మీటర్ల వ్యాసార్థం వుంది. కజక్‌స్థాన్ సైన్స్ అకాడమికి చెందిన బయాలజీ సంస్థకు ఆ గ్రుడ్డు పంపబడినట్లు టాస్ తెలిపింది

విశాఖజిల్లాలో తీవ్రవర్షాభావం

విశాఖపట్నం ఆగస్టు 12

గజపతినగరం విజయనగరం శ్రీకాకుళం వరిపుకోట, యలమంచిలి తాలూకాలలో వర్షాభావం, ఏనాటి వుండడంతో వరి నాట్లు పూర్తిగా పడలేదు

జిల్లాలో 1 26 500 హెక్టార్లలో ఇంత వరకు 58 170 హెక్టార్లకు నాట్లు వేయడం జరిగింది

అయితే మెట్టపంటలైన పేరుశెనగ నువ్వులు, గోధుమలు మొదలైన పంటల పరిస్థితి సంతృప్తికరంగా ఉంది 1.78420 హెక్టార్లలో మెటపంట సాగవుతున్నది

వర్షం మీదనేకాక బావులు నీటి సౌకర్యాలకు జిల్లా నోచుకోక పోవడంతో పంటల పరిస్థితిపట్ల రైతాంగానికి స్పష్టమైన నమ్మకం కుదిరిందేలేదు

వ్యవసాయశాఖ అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం క్రింది కాగు కన్న ప్రస్తుత ఖరీఫ్ అశాజనకంగా ఉంది

ఈనెలలో సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో వర్షాలుపడవచ్చని వ్యవసాయశాఖ అశాభావం వ్యక్తం చేస్తున్నది

క్రిందటి ఖరీఫ్ ఈ రోజుల్లో 12 014 హెక్టారుకు వరినాట్లు పడ్డాయి. అప్పటి వర్షపాతం 378 9 మిల్లిమీటర్లు

కాగా ఏప్రియల్-జులై మధ్య 59 వర్షపు రోజులలో 581 19 మి మీ వర్షపాతం పడింది.

అధిక పశుసంపదనిచ్చే వరి వంగడాలు (క్రిందటి ఖరీఫ్‌లో 346 మెట్రిక్ టన్నులు సరఫరాచేయగా, ఎన్రస్తుతం 918 మెట్రిక్ టన్నుల వంగడాలు అందజేసినట్లు వ్యవసాయశాఖ తెలియచేస్తున్నది

నరో పైపున వ్యవసాయ కార్మికులకు పనులు లేక పస్తులతో కాలం గడుపుతున్నారు.

అనావృష్టి పరిస్థితులపై శాలూకాతహసీల్దార్ వద్దకు గత నెల 18 న యీ నెల 8వ తేదీన కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన పూర్తి గింపుగా వెళ్ళి మెమొరాండాలు అంద చేయడం జరిగింది గ్రామాలలో చౌకదుకాణాలు నెలకొల్పాలని, కరువు ఎనుకు చేపటాలని, తుంచివేటి పనికి కల్పించాలని మెమొరాండాలలో విజ్ఞప్తి చేయడం జరిగింది.

కొమరోలులో ఆంధ్రా బ్యాంకు 553 వ బ్రాంచి

మంత్రి రంగారెడ్డిచే ప్రారంభం

గిద్దలూరు, ఆగస్టు 11

ఆంధ్రా బ్యాంకు 553 వ బ్రాంచిని యిక్కడికి 15 కిలో మీటర్ల దూరంలోగల కొమరోలులో ఆర్థిక మంత్రి వడతల రంగారెడ్డి ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

బ్యాంకుల జాతీయానికి ముందు 70 వేల జనాభాకు ఒక బ్యాంకు బ్రాంచు వుండగా తరువాత 30 వేల జనాభాకు ఒక బ్యాంకు బ్రాంచు వున్నదని రాష్ట్రంలో మరో 800 బ్యాంకు బ్రాంచీలను తెరవాలని ప్రభుత్వం నూచించిందని ఆయన అన్నారు.

గిద్దలూరు, మార్కాపురం తాలూకాలు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పరిధిలోకి వచ్చాయని రీజినల్‌లోగా గ్రామీణ బ్యాంకులు ప్రారంభింప బడుతాయనిఆయన అన్నారు.

బ్యాంకు అప్పుల మంజూరు, వసూళ్ళకు ప్రతి గ్రామంలో మూడు మొదలు ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు

ఆంధ్రా బ్యాంకు హైద్రాబాదు జోనల్ మేనేజర్ శ్రీ ఎం గోపాలకృష్ణయ్య ముఖ్యఅతిథికి స్వాగతంచెప్పారు

ఇదేసన్నివేశంలోనే 20 వ బ్రాంచి అని అన్నారు వరలో ప్రారంభించు ఆఫీసరు శ్రీ పీతరామమూర్తి వర్గీకరించారు. రీజినల్ మేనేజరుశ్రీ ఎం వి. ఎస్. కె చైతన్యలు కృతజ్ఞతాభివందనములు సమర్పించారు.

అమెరికాలో శ్రీ వెంకటేశ్వరుని ఆలయం

తిరుపతి ఆగస్టు 11

తిరుపతి దేవస్థానపు ధర్మకర్తల సంఘ చైర్మన్ ఇటీవల అమెరికాలో శ్రీ వెంకటేశ్వర దేవాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

ఆయన యిక్కడకు తిరిగి వచ్చిన అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ, పిట్స్ బర్గ్‌లో ప్రారంభించిన దేవాలయానికి తోడు చికాగో కాన్‌ఫ్రాన్స్‌సోకో, లాస్‌ఏంజిల్స్, డాలస్ నగరాలలో అతిథి గృహాలు, కల్యాణ మండపాలు నిర్మించాలని అమెరికన్లు కోరారని, పెనామాలో ఒక దేవాలయాన్ని నిర్మించాలని అక్కడి సంస్థలు కోరారని తెలిపారు

పిట్స్‌బర్గ్ ఆలయ ప్రధాన పూజారికి నెలకు రు 10 వేల జీతం ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

తాము కోటి రూపాయలు దేవస్థానానికి యిస్తానని దీనితో 500 మంది ధర్మదాయులకు శాశ్వత యిస్తేందాలని అందరి లో మహిళ పొగి తనను కోరారని ఆయన తెలిపారు.

కొత్త పాలసీ ఉమ్మడి నాయకత్వంపట్ల అసంతృప్తి

వైఖరి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, చావన్‌ల వైఖరి వల్ల

న్యూఢిల్లీ ఆగస్టు 11

పార్టీలో ఉమ్మడి నాయకత్వంపట్ల అసంతృప్తిని వైఖరికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెసు పార్లమెంటరీ నాయకుడు శ్రీ వై బి చవాన్ కాంగ్రెసు మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి సుభద్రాజోషి వేరువేరుగా అభివందన పెట్టిగ్రహణలు పంపారు

వ్యక్తిపూజపట్ల ఆమె ఆందోళనవ్యక్తం చేశారు పార్టీలోని కొందరు వ్యక్తులు యిప్పటికీ తగిన గుణపాఠం నేర్చుకోలేదని, వ్యక్తిపూజ పట్ల మొగ్గు చూపుతున్నారని ఆమె అన్నారు.

కాంగ్రెసులో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ జాతి పేరలో విశిష్టమైన సంస్థగా కాంగ్రెసు పొందిగలదనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. తెలిపారు.

అమెరికాలో వాల్డీమ్ చైనా పర్యటన మంగింపు

పెకింగ్, ఆగస్టు 12

జపాన్ ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డీమ్ వారం రోజుల చైనా పర్యటన విన్న ముగిసింది జపాన్‌లో వర్ధమానదేశాల విస్తృతం చాలిన ఇతోధిక పాత్రపై ఆయన చైనా నాయకులతో చర్చలు జరిపారు.

కర్నాటక మంత్రివర్గంలో కొనసాగుతానని శ్రీరాములు

బెంగుళూరు, ఆగస్టు 11

ఇటీవల మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ సందర్భంగా మర్యాదాల కేటాయింపరిడిన మంత్రి శ్రీ శ్రీరాములు మంత్రివర్గంలో కొనసాగటానికి అంగీకరించారని కర్నాటక ముఖ్య మంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ విన్నవించారు. తెలిపారు.

మద్యనిషేధంపై ఫీచర్ ఫిలిం

హైదరాబాద్, ఆగస్టు 11

మద్యనిషేధంపై తెలుగులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిడివిగల ఫీచర్ ఫిలిం తయారు చేస్తుందని న్యాయశాఖ మంత్రి శ్రీ పి పురుషోత్తమరెడ్డి నేడు "ఏ ఎన్ ఎన్" కు తెలిపారు.

మత్తు పానీయాలు సేవించకూడదనే అవగాహన నొక్కి చెప్పేందుకు పెద్దయెత్తున చేపట్టబోతున్నారంలో ఒకటిగా యిది వుంటుందని ఆయన అన్నారు.

చట్టాల పరిధిలో మద్యనిషేధం సాధ్యం కాదని పాలకులు తేలిపోయిందని పత్రికల్లో ప్రకటనలు, రేడియో తెలివిజన్ పాటలు, డాక్యుమెంటరీలద్వారా ప్రజలను విద్యావంతులను గావించదలచినామని ఆయన అన్నారు

పత్రికలు, సినిమాలలో మద్యపానాలను నిషేధించాలని, కొత్తగా రాయబడుతున్న లైసెన్సులు యివ్వడం నిలుపుచేశామని మంత్రి అన్నారు. గిరిజన ప్రాంతాలలోని 50 శాతం సారాయిదుకాణాలు మూసివేతకు ఉత్తర్వులిచ్చామన్నారు మైదాన ప్రాంతం వారు సారాను కత్తిచేసి దొడుకునేందుకు వీలు లేకుండా మిగతా దుకాణాలను త్వరలోనే గిరిజనులకు అప్పగిస్తామన్నారు.

వచ్చే సంవత్సరం ఇతర ప్రాంతాలలో ప్రభుత్వం నిర్ణయం వంటు సారాను దుకాణాలను మూసివేయదలచినట్లు అన్నారు.

మద్యనిషేధ విధానాలలో కొన్ని సడలింపులు వుండాలని, యిటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో విజ్ఞప్తి చేశానని, సాలిగా 100 కోట్లు ఆదాయంవచ్చే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రంలో సవరణలు కాకుండానూ 30 లక్షలమంది నిరుద్యోగులు కాకుండానూ చూడాలని చెప్పానన్నారు.

ఉదాహరణకు విరసాయమైన, ఎక్కువ ఆహార విలువలుగల కల్లు, కొద్దిపాటి మత్తు కల్గించే బీరులాంటి పానీయాలను అనుమతించవచ్చని వీరాపై ఎత్తేయాలని సూచించారు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని మద్యనిషేధంవల్ల రాష్ట్రానికి వచ్చే నష్టం 50 శాతం భరించేందుకు చూస్తానని మద్యనిషేధం వ్యవహారాలను కూడా చూస్తున్న విద్యాశాఖ మంత్రి శ్రీ ఎన్ సంజీవరెడ్డి హామీ ఇచ్చారని శ్రీ రెడ్డి అన్నారు. (వి. వి.)

38 మంది పాక్ పీపుల్స్ పార్టీ ముఖ్యుల అరెస్టు

కరాచీ ఆగస్టు 12

పాకిస్థాన్ పీపుల్స్ పార్టీకి చెందిన 38 మంది ముఖ్యులను అవినీతి ఆరోపణలపై మొన్న రాత్రి అరెస్టుచేసినట్లు కరాచీ వార్తా సంస్థలు నిన్న రాశాయి

ఈ వార్తను ధృవీకరించడానికి గాని, విమర్శించడానికి గాని మార్షల్‌లా అధికారులు తిరస్కరించారు. 'మీ నిర్ణయాలను మీరు చేసుకోవచ్చు' అని అధికార ప్రతినిధి అన్నాడు.

అరెస్టు చేయబడిన వారిలో ముగ్గురు రాష్ట్ర స్థాయి మాజీ మంత్రులు రద్దయిన సింధ్ శాసనసభ్యులు ఐదుగురు వున్నారు.

భుట్టో లాహోర్ వచ్చిన సందర్భంగా పోలీసులతో 9 పార్టీల ప్రతిపక్ష సంకీర్ణ కార్యకర్తలతో ఘర్షణలకు దిగినందుకు 43 మంది పీపుల్స్ పార్టీ కార్యకర్తలను అరెస్టు చేశారు

ఏ పార్టీ ఎన్నికలను బహిష్కరించిన అల్లాండు ఎన్నికలు అభ్యర్థులని మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ జనరల్ జియా-ఉల్-హక్ కరాచీలో చెప్పారు.

శాంతి భద్రతల పరిస్థితిక్షీణించి ఎన్నికలు నిలిచిపోతాయన్న భయాన్ని ఆయన త్రోసిపుచ్చారు

సాధారణ జీవనాన్ని భగ్నంచేయడానికి, ప్రజల ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన కత్తిన వర్గాలు తీసుకోవాలని ఆయన సైనిక అధికారులను కోరారు

పెషావర్‌కు భుట్టో

ఎన్నికల వన్నాహం నిమిత్తం భుట్టో నిన్న పెషావర్ చేరారు.

భుట్టోకు స్వాగతం చెప్పడానికి యీ వాయవ్య సరిహద్దు రాష్ట్ర రాజధానికి అయన వస్తున్నదాన్ని 300 మందికి పైగా వచ్చారు.

'నాపై అత్యాచారాల ఆరోపణను ప్రజలు తిరస్కరించారు'— నందిని జవాబు

భువనేశ్వర్, ఆగస్టు 12

అత్యవసర పరిస్థితి కాలంలో తాను అత్యాచారాలకు పాల్పడ్డానని ఆరోపణలు చేస్తున్నవారికి యిటీవల జనతాపక్ష ఎన్నికలలో తనను గెలిపించడం ద్వారా ప్రజలు స్పష్టమైన సమాధానం మిచ్చారని ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీశతపథి నిన్న చెప్పారు.

కాంగ్రెసు నుండి వైదొలగి యితరులతో కలిసి ప్రజాస్వామ్య కాంగ్రెసు స్థాపించినందుకు అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం తనను బెదిరించడానికి రెండు విధాల కేసులు, ఒక విచారణ కమిషన్‌ను నియమించిందని శ్రీమతి శతపథి పేర్కొన్నారు.

ఆ కేసులు యింకా విచారణకు రావాల్సి వుంది అని ఆమె అన్నారు.

జనతాపార్టీ జాతీయ కార్యవర్గం మండి శ్రీమతి శతపథిని తొలగించాలని కోరుతూ ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ నీలమణి రౌతాయ్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ పండితులు కేంద్ర నాయకత్వానికి పంపిన టెలిగ్రామును ఎదాదానంగా శ్రీమతి నందిని శతపథి ఈ ప్రకటన చేశారు.

న్యూఢిల్లీనుండి తిరిగి వచ్చిన అనంతరం ఒక ప్రకటనచేస్తూ నేను ఎలాంటి అవినీతి వ్యక్తుల పాల్పడలేదు మరోవైపు కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న అనేకమంది జనతాపార్టీ నాయకులు అవినీతికి పాల్పడ్డారని విచారణ కమిషన్లు రుజువు చేశాయి అని శ్రీమతి శతపథి పేర్కొన్నారు.

కర్నూలులో కార్పొరేట్ ఫ్యాక్టరీ

కర్నూలు, ఆగస్టు 12

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌తో సమిష్టి భాగస్వామ్యంగా కర్నూలు కార్పొరేట్ యూనిట్ ఇక్కడ స్థాపించబడుతుంది. దీనికి రు. 6 23కోట్లు పెట్టుబడి పెడతారు

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈప్రాజెక్టును ఆగస్టు 30వ తేదీన శంకుస్థాపన చేస్తారని అభివృద్ధికాక డిప్యూటీ అధికారి శ్రీ డి. చంద్రశేఖరరావు పత్రికల వారికి తెలియజేశారు.

41 కోట్ల రూపాయలతో రోజూ వందబస్సులు పేరు ఉత్పత్తిచేసే యూనిట్ యిప్పటికే ప్రారంభింప బడిందని ఆయన అన్నారు.

ఇందిరాగాంధీత్వరలో తిరిగి రాబోదు

— చంద్రశేఖర్

సాట్నా, ఆగస్టు 12

మాజీ ప్రధాని శ్రీమతి గాంధీ త్వరలో క్రియాశీల రాజకీయాల్లోకి తిరిగి రాలేదని జనతా అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ అంటన.

ఆమె పునరాగమనం గురించి పాత్రికేత్రికా గోష్ఠిలో నిన్న ప్రశ్నించగా "సమీప భవిష్యత్‌లో కాకపోయినా క్రియాశీల రాజకీయాల్లో స్వేచ్ఛా పౌరురాలిగా ప్రవేశించే హక్కు ఆమెకుంది" అన్నారు మరో ప్రశ్నకు జవాబిస్తూ "మీరు చెప్పాలను కుంటున్నట్లుగా త్వరలో తిరిగి రావాలని ఆమె అనుకుంటున్నట్లు లేదన్నారు."

వాజపేయి దేశముఖ్

జనతాపార్టీ పరిగా పని చేయకపోయినప్పటికీ, శ్రీమతి ఇందిరాగాంధీ తిరిగి అధికారంలో కొచ్చే అవకాశంలేదని జనతా ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ వాజపేయి దేశముఖ్ అంటన.

బొంబాయి వారపత్రిక "బ్లిట్జ్" చిన్న ఇంటర్వ్యూలో ఆయన ఇలా చెప్పారు "అలాంటి ప్రయాణమేమీ ఉండనుకోను మరి పరిగా పనిచేయకపోతే అవి మమ్మల్ని దెబ్బతీస్తుంది; కానీ మమ్మల్ని తొలగించరాదు".

"ఇందిరాగాంధీ తిరిగివస్తే ఈ మిగిలిన కాంగ్రెస్ కాస్తా కుక్కలుచించిన పిర్రలుఅవుతుంది ఇందిరాగాంధీ చూపించేమరో, ఆమె చెప్పిది వినేందుకూ తరాలు కూడా జనం పోగవచ్చు. కానీ ప్రయోజనం లేదు.

"ఇందిరాగాంధీ గానీ మరే యితర కాంగ్రెసు నాయకులుగానీ ప్రజలపై ప్రభావం కలిగించ లేదు"

ఆర్ యస్ యస్ యు యువ జనతాలో విలీనం చేయాలి నెచ్చరించిన ప్రశ్నించగా అది రాజకీయపార్టీ కాదన్నారు.

అందరి ప్రయోజనాల ప్రాతిపదికగా పారిశ్రామిక సంబంధాలు

— శ్రీ మొరార్జీదేశాయ్ భావన

న్యూఢిల్లీ ఆగస్టు 12

సమాజంలోని అన్ని తరగతుల ప్రయోజనాల పరిరక్షణ దేశ పారిశ్రామిక సంబంధాలకు ప్రాతిపదికగా వుండాలని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు.

ఈ భావన లోపించడం అందోళనకు దారి తీసిందని ఇక్కడ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీలో జాతీయ సదస్సును ప్రారంభిస్తూ ఆయన అన్నారు.

"మన సంస్కృతిలోని మౌలిక పునాదులను మనం మరిచిపోయాం. ఇతరుల గూర్చి ఆలోచించడమన్నది మన సంస్కృతిలోని మౌలిక పునాది. శతాబ్దాలు గడిచే కొలదీ దీన్ని విస్మరించాం. అది మృతపాయం కాలేదు మన పారిశ్రామిక సంబంధాలను మరింత సహజ సిద్ధం చేయడానికి మనం ఆ భావనను జాగ్రతపరుచుకోవాలి" అని శ్రీ దేశాయ్ చెప్పారు

ప్రజాస్వామ్య సారాంశం కూడ ఇతరుల గూర్చి ఆలోచించడమే ఆ భావనలేకపోతే ప్రజాస్వామ్యం వ్యర్థం అవిచేయలేదు అని అన్నారు.

మహాత్మాగాంధీ ధర్మకర్తృత్వ సిద్ధాంతాన్ని ప్రస్తావిస్తూ ఇది పై స్థాయిలో ప్రారంభం కావాలని, వారు ఆర్థిక దాక్షిణ్యతను ప్రదర్శించాలని అని శ్రీ దేశాయ్ చెప్పారు.

లాకౌట్లను కార్మికులు నిరసిస్తారు యజమానులు సమ్మెలను నిరసిస్తారు ప్రభుత్వం ఈ రెండింటినీ వ్యతిరేకిస్తుంది కొన్ని సందర్భాల్లో ప్రభుత్వంవారు ఆలస్యంచేసినట్లు చేయకు. ఈ రోజు కల్లోలాల వీళలను నిటుకుంది. దీన్ని తొలగించాలి అన్నారు.

భారత్‌లో వరదలపట్ల టిటో విచారం

బెల్గ్రేడ్, ఆగస్టు 12

భారతదేశంలో సంభవించిన వరద పరిస్థితులపట్ల యుగోస్లావియా అధ్యక్షులు శ్రీ టిటో తన తీవ్ర విచారాన్ని తెలియచేశారు.

మార్షల్ టిటో భారతరాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి పంపిన సందేశంలో తీవ్ర వరదలవల్ల దేశంలో ఏర్పడిన పరిస్థితులపట్ల గాఢమైన విచారాన్ని వ్యక్తం చేశారు.

షా కమిషన్ దర్యాప్తు విధాన నిబంధనల రూపకల్పన

న్యూఢిల్లీ ఆగస్టు 12

అత్యవసర పరిస్థితి కాలంలో జరిగిన అత్యాచారాలపై దర్యాప్తు జరిపేందుకు నియమించబడిన షా కమిషన్ దర్యాప్తు విధానానికి సంబంధించిన నిబంధనలను రూపొందించిందని అధికార ప్రకటనలో తెలియచేయబడింది

షా కమిషన్ సాధారణంగా తన విచారణ కార్యక్రమాలను న్యూఢిల్లీలోని పాటియాలా హౌస్‌లో సాగిస్తుంది

అయితే ఫిర్యాదులు, సాక్షులు ప్రతివాదులతోపాటు సంబంధంలేని ఇతర వ్యక్తుల సంఖ్య స్వభావాలను దృష్టిలో వుంచుకొని యితర ప్రాంతాలలో కూడా విచారణకార్యక్రమాలను జరుపుకుంటుంది - అలా కమిషన్ సమావేశాలు జరిగే ప్రాంతాలు, తేదీలు ముందుగానే ప్రకటించబడతాయి.

కమిషన్ పరిశీలనకుగాను అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను కలిపివ్వు ఈ అంశాలకు సంబంధించిన వాస్తవాలు తెలిసివున్న వారిని, వాస్తవాలకు సంబంధించిన ప్రకటనలనుగాని దస్తావేజులనుగాని అధికారం పొందిన అధికారుల ముందు వారి ఇచ్చిన అఫిడవిట్లనుగాని దాఖలు చేయవలసిందిగా కమిషన్ కోరవచ్చు ఈ ప్రకటనలు లేదా అఫిడవిట్లు దాఖలు చేసేవారు తమకు ఏ విధంగా సమాచారం అందినది అధికార దాక్యుమెంట్లు రూపంలో ఆ సమాచారం అందివుంటే ఆ దాక్యుమెంట్లు ప్రస్తుతం ఎవ్వరి లేక కాగ అధీనంలో వున్నదీ తెలియచేయాలి. అఫిడవిట్లు దాఖలు చేసేటపుడు ఆ అఫిడవిట్లు కాపీలు ఎడింటిలో కూడా దాఖలు చేయాలి.

వాస్తవాలకు సంబంధించిన ప్రకటన లేక అఫిడవిట్‌లతోపాటుగా పాల్గొన దాఖలాను కమిషన్ విచారణచేపట్టుకున్న ఎడంలో ప్రతి సాక్షి ఎమి చెప్పదలచు కున్నదో సూచించే సమాచారాన్ని ఇతరులారా

వాస్తవాల ప్రకటన లేక అఫిడవిట్‌లతో పాటుగా సాధ్యమయినంతవరకు ఒరిజినల్ దాక్యుమెంట్లు లేక నకలుగా సర్టిఫై చేయబడిన కాపీలను దాఖలుచేయాలి

ఎవరయినా సాక్షి ఒక అంశానికి మించి కమిషన్ దృష్టికి తెలియచుకున్నట్లయితే ఒక్కొక్క తిరగతికి వంతం చేయబడిన పిర్యాదులపై విడివిడిగా అఫిడవిట్లను వాస్తవాల ప్రకటనలను దాఖలు చేయాలి ఒకటికి మించి వాస్తవాల ప్రకటనలను అఫిడవిట్లను దాఖలు చేసినవారు మొత్తం దాఖలు చేసిన అఫిడవిట్ల లేక వాస్తవాల ప్రకటనల సంఖ్యను, ప్రతివాది పీయుల్ నెంబరును సూచించాలి.

మార్కెట్ ధరలు

విజయవాడ, ఆగస్టు 12

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 12-8-77 రాటి కొనుగోలు ధరలు క్వింటాల్‌కు పంచి అను లు పన్నులు మినహా)

హమాలీలు వ మ్మే వల్ల వ్యాపారము స్థంభించినది.

ధాన్యం

	మసూరి	అక్కుల్లు
విజయవాడ	...	...

బియ్యం

విజయవాడ	190.00	160.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	265.00	290 00
రాజమండ్రి	205 00	285 00
గుంటూరు	265 00	294.00
	పెసలు	పెసలు
విజయవాడ	218 00	198.00
రాజమండ్రి	245 00	183 00
గుంటూరు	200 00	185 00

వేరుశనగ

	నవ్వు	మూడ
విజయవాడ	—	1000 00
నంద్యాల	375 00	930.00

బంగారం- వెండి

	కిలో వెండి	పవరు బంగారం
విజయవాడ	1203.00	611.00

UPSC Advt No.33

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS :

1 One Professor of Ophthalmology Goa Medical College Panaji Health & F W Min *(Post temp likely to continue indef)*
Pay Rs 1800-100-2000-125/2-2250 plus NPA @ Rs 600/- p m Age Not exceeding 50 yrs EQ (i) A recog medical qual (ii) Post grad Deg in Ophthalmology viz M S, F R C S (with Ophthalmology) or eqv (iii) 12 yrs standing in the profession (iv) 6 yrs exp as Associate Professor/Asstt Professor/Reader in a medical college or Teaching Instn after the requisite Post-grad Deg qual out of the aforesaid 12 yrs standing (v) Extensive pract & admin exp in the field of medical relief or medical res Medical Education or Public Health Orgn

2 Four Professors (1 Each In Epidemiology Health Education Public Health Admn & Physiological & Indstrl Hygiene), All India Instt of Hygiene & Public Health Calcutta, Health & F W Min *(Posts pmt apptt initially on temp basis) (Post of Professor of Epidemiology resvd for ST failing unresvd)*
Pay Rs 1800-100-2000-125/2-2250 plus NPA @ Rs 600/ p m Age Not exceeding 50 yrs EQ (i) A recog medical qual (ii) Post grad deg in Public Health, i e M D, with Public Health, D Sc (Public Health) Dr P H or eqv (iii) 12 yrs standing in the profession with 6 yrs exp as Associate Professor/Asstt Professor/Reader in a Medical College/Teaching Instn after the post-grad deg qual out of the aforesaid 12 yrs standing

3 One Jr Entomologist, D te of Plant Protection Quarantine & Storage Agri & Irrig Min *(Post temp likely to continue indef)*
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Pref below 30 yrs EQ *For posts 1 & 2* - (i) 2nd Cl Deg in Elect/Electronics Engg or eqv *For post 1* (ii) About 2 yrs exp of design & dev of flight vehicle telemetry equipment *For post 2* (ii) About 2 yrs exp in Flight Test instrumentation with magnetic tape data acquisition *For post 3* (i) 2nd Cl deg in Electronics Engg or eqv (ii) About 2 yrs exp in the field of design & dev of circuitry associated with flight control systems, exp in dev of analogue/digital circuits using Intest IC Chips exp in compact light weight packaging associated with flight vehicles *For posts 4 & 5* (i) 2nd Cl Deg in Electronics/Elect Engg or eqv *For post 4 (S C)* (ii) About 2 yrs exp in the design & dev of electronic servo control systems & computer aided design of servo systems *For post 5 (S T)* (ii) About 2 yrs exp in the dev of VHF/UHF airborne packages for telecommand tracking & telemetry of flight vehicles

5 One Research Offcr (Chemical) DG F A S L I Bombay Labour Min *(Post pmt apptt initially on temp basis) (Resvd for SC failing for ST)*
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 40 yrs EQ (i) Master s deg in Chemistry or an eqv qual (ii) About 2 yrs res or pract exp in Bio-chemistry pref on problems of disposal of sewage & trade wastes & effluents in any works estt or instn Shd be acquainted with analytical work

6 One JSO, Def Res & Dev Lab, Hyderabad Def Min *(Post temp likely to continue indef)*
Pay Rs 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 Age Pref below 30 yrs EQ 2nd Cl Bachelor s deg in Electronics/Telecom Engg or eqv

7 One Sr Investigator, Economic Analysis Div, National Sample Survey Orgn Planning Min *(Post temp likely to continue on long term basis)*
Pay Rs 550-25-750-EB-30-900 Age Not exceeding 30 yrs EQ (i) Master s deg in Statistics or Maths or Economics or Commrce (with Statistics) or eqv *Or* Deg with Maths or Economics or Statistics as a subject & 2 yrs post grad dip in Statistics or eqv (ii) 2 yrs exp of statistical work involving collection compilation & interpretation of statistical data

8 One SSO-II Aeronautical Dev Estt, Bangalore Def Min *(Post temp likely to continue indef)*
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Pref below 30 yrs EQ (i) 2nd Cl Deg in Aeronautical Engg or eqv (ii) About 2 yrs exp in evaluating flight dynamic data for high speed aircraft & target drones & in flight simulation of such vehicles

9 One Professor in Sculpture in the College of Art Delhi Admn *(Post pmt apptt initially on temp basis) (Resvd for SC failing unresvd)*
Pay Rs 1500-60-1800 Age Not exceeding 45 yrs EQ 2nd Cl Deg or eqv Dip in Sculpture About 8 yrs professional and/or teaching exp in sculpture

10 One Dy Chief Fire Offcr Municipal Corpn of Delhi *(Post pmt)*
Pay Rs 1100-50-1600 Age Not exceeding 40 yrs Relaxable for Govt servants & employees of the M C D EQ (i) Deg pref in Sc or eqv (ii) Advanced Dip of National Fire Service College or A M I Fire E (London) or eqv (iii) 7 yrs admin exp (incl about 3 yrs in respon post eqv to that of Divisional Offcr (Fire)

11 One SSO-II Armament Res & Dev Estt Pune Def Min *(Post temp likely to continue indef)*
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Pref below 30 yrs EQ (i) 2nd Cl Deg in Metallurgy or eqv (ii) About 2 yrs exp in the field of testing of various materials both ferrous & non-ferrous & investigation of material failures

12 Two SSOs-II Armament Res & Dev Estt, Poona Def Min *(Posts temp likely to continue indef)*
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Pref below 30 yrs EQ 2nd Cl deg in Mech Engg or eqv About 2 yrs exp in res/design & dev of armament/general engg stores

13 One SSO-II Aeronautical Dev Estt Bangalore Def Min *(Post temp likely to continue indef)*
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300, Age Pref below 30 yrs EQ 2nd Cl deg in Mech/Aeronautical Engg or eqv About 2 yrs exp in design of loading panels & rate tables for testing Flight control Systems.

14 One SSO-II Def Res & Dev Lab, Hyderabad, Def Min *(Post temp likely to continue indef)*
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Pref below 30 yrs. EQ (i) 2nd Cl Bachelor s Deg in Aeronautical/Mech Engg or eqv (ii) About 2 yrs exp in theoretical & experimental studies on applied problems in fluid mechanics such as boundary layer studies/Viscous flow past b

Science and Popular Science Books

1.	Fundamentals of Radio	N. Izyumov	16-00
2.	Fundamentals of Radio	I. Zherebtsov	12-00
3.	Radio Circuits and Signals	I. Gonorovsky	13-20
4.	Physical principles of Micro Electronics	G. Yepifanov	7-50
5.	Electronics	I. Zherebtsov	7-50
6.	Measurements in Television Channels	M. Krivosheev	6-40
7.	Reliability of Engineering systems	I. Ryabinin	14-00
8.	Evolution of the Biosphere	M. M. Kamshilov	7-25
9.	Converter and Open.Hearth Steel Manuacture	G. Oiks	12-75
10.	Evaporative cooling of Metallurgical Furnaces	S. M. Andonyev	12-25
11.	Measuring Instruments Design and use	Ya. G. Gorodetsky	10-50
12.	Metal Cutting theory and Cutting Tool Design	V. Arshinov	10-00
13.	Fundamentals of Organic Chemistry Vol I&II	A.N.Nesmeyanov(Set)	23-00
14.	Equality Resemblance and Order	Ju. A. Ichreider	5-00
15.	Bees and people	N. Ioyrish	4-00
16.	Three Thousand years of Magnets	V. P. Kartsev	4-00
17.	Plasma Arc Equipment	E. M. Esibyan	2-50
18.	Animal Travellers	I. Akimushkin	3-00
19.	The Worlds Water	M. I. Lvovich	1-90
20.	Can man Change the Climate	P. Borisov	3-00
21.	Physical Problems for Roginsons	V. Lange	3-00
22.	Key problems of Physics and Astrophysics	V. L. Ginzburg	4-00
23.	Space Chemistry	L. Nikolayev	4-00
24.	A Visit to Transurania	Eaine Knorre	2-00

Visalaandhra Publishing House
Chandram buildings
Vijayawada-520004
Visalaandhra Book House
Vijayawada, Hyderabad, Visakhapatnam, Anantapuram, Tirupati, Warangal.

కృష్ణా పశ్చిమ కాల్వక్రింద భూముల్లో నాట్లుపడని స్థితి

మంగళగిరి, ఆగస్టు 12

కృష్ణా వెస్టర్న్ హైలెవెల్ చానల్ క్రింద కలపాడు, నిడ్డనల్లి, పేరంట్ల, ఉన్నలపాడు, వెంకటకృష్ణాపురం గోళ్ళపూడి గ్రామాలకు సంబంధించి ఏడు వేల యకరాల మాగాణి సాగు అవుతున్నది. ఈ భూములలో ఈ రోజు ఆ పరకు నాట్లు పడకపోవటంవలన రైతులు ఆందోళన పడుతున్నారు.

జూన్ మొదటివారంలో కాల్వకు నీరు వదిలిన ఈ కాల్వక్రింద నాటుమళ్ళు తడవటానికి కూడ సరిపడి నీరు అందక నాటు మడ్చుటూడ మెండిపోయినది.

పెదవడ్లపూడివద్ద బకింగ్‌హామ్ కెనాల్ నుంచి చీలిన ఈ కాల్వలో తూడు అడు తీగలు అలుకొనిపోయి కాల్వలో నీటి ప్రవాహానికి అడ్డుపడుతున్నందున, సాగు చూము అవు నీరు అందడంలేదు.

ప్రతి సంవత్సరం వేలకొద్దీ అదనపు పాయలు కాల్వ మధ్యన్తరంకు అడ్డుపెట్టుచున్నారని చెబుతున్నారు గాని ఈ కాల్వకు పెదవడ్ల పూడి నుంచి నందిగామ వరకు కాల్వగట్టులు అతి బలహీనంగా వుండినవి. అందువల్ల ఈ కాల్వ లెవల్ పెంచితే కట్టలు తెగిపోవచు. అందువల్ల లెవల్ పెంచటానికి కూడా అవకాశం లేదని అంటున్నారు.

రైతులు సహకారంగా కాల్వలో పెరిగిన తూటాలను తీసివేయటానికి ప్రయత్నించి నాలుగురోజులు ఎనిచేశారు. కాని ఎయో జనం లేకుండాపోయింది. అందువల్ల ప్రభుత్వం ఈ దూములను నీరు అందించేందుకు తీవ్రంగా కృషి చేయాలని, కాల్వ కట్టలు, లెవల్ పెంచి, నీరు అందించే విధంగా కృషి చేయాలని, కాల్వ రైతులంతా ఆదుకోవాలని ఉల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ యార్లగడ్డ నుబ్బారావు ప్రకటించుచున్నాడు.

స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలం

శ్రీ టి. వి. యస్. విమర్శ

విజయవాడ, ఆగస్టు 12

మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలం పొడిగిస్తూ మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ వల్లా సుబ్బారాయుడు చేసిన ప్రకటనను శ్రీ టి. వి. యస్ తీవ్రంగా ఖండించారు.

శ్రీ వెంగళరావు పరిపాలనలో సభ్యత్వ పునరుద్ధరణకు ఎన్నడలేని ప్రమాదం లిఖిత కాలంలో కూడా ఎన్నడలేని విమర్శించారు. మున్సిపాలిటీలకు త్వరగా ఎన్నికలు జరుపుతామన్న వాగ్దానాలు నెరవేర్చక పోవటం శోచనీయమన్నారు. పట్టణ, నగర పరిపాలనా కమిటీలను ఎన్నుటచేస్తానన్న వాగ్దానాలను కూడా నెరవేర్చలేదన్నారు.

42 వ రాజ్యాంగ సవరణ లేకపోతే వెంగళరావు ప్రభుత్వం అధికారంలో కొనసాగేది కాదన్నాడు. 42 వ రాజ్యాంగ సవరణ రద్దుకు కాంగ్రెసు కూడ అమకూలంగా వున్నట్లు తెలుస్తున్నదని, ప్రస్తుత మంత్రివర్గం ఎంతకాలం అధికారంలో వుంటుందో తెలియదన్నారు.

రాష్ట్రప్రభుత్వ సైనిక, రాజ్యాంగ స్థాయి యీవరంగా వున్నప్పుడు, స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలం కొనసాగింపటానికి హక్కు లేదన్నాడు. ఇందువల్ల అన్ని మున్సిపాలిటీలకు ఎన్నికలు జరపాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

తంతి తపాలా ఉద్యోగుల కోర్కెల దినోత్సవం

రాజమండ్రి, ఆగస్టు 10

అఖిల భారత తంతి, తపాలా ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో తంతి తపాలా ఉద్యోగులు కోర్కెల దినోత్సవం పాటించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి శ్రీ సదాశివరావు అధ్యక్షత వహించారు. సంఘ కన్వీనర్ శ్రీ యస్. నాగేశ్వరరావు ఉద్యోగుల కోర్కెలను వివరించారు.

అనంతరం సంఘ అధ్యక్షులుగా శ్రీ జి. సదాశివరావు, కార్యదర్శిగా శ్రీ టి. వర్మ నారాయణ, కోశాధికారిగా శ్రీ యం. వెంకటేశ్వర్లును సమావేశం ఎన్నుకుంది.

రేడియో

ఆదివారం - ఆగస్టు 14
శక 1899 శ్రావణ 23

హైదరాబాదు—ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం; 6.55 ప్రకాశం జిల్లా సమాచార లేఖ; 7.15 సంగీతరుచి; టి. చాడయ్య: వయోలిన్; 8.30 మువ్వల మణి అయ్యర్ గానం; 9.45 చిత్రసీమ; 10.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రసీమ; 12.00 పద్మజ ఇందిర: వాద్యబృందంతో గానం; 3.00 అల్లూరి సీతారామరాజు సంక్షిప్త శబ్దచిత్రం; 4.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 లలిత సంగీతం: వేద్రవేణు; 8.45 జానపద గేయాలు; 10.00 భక్తి సంగీతం; 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం; 6.55 జిల్లా సమాచార లేఖ; 7.15 జానపద గేయాలు; 7.45 చిత్రతరంగిణి; 9.00 ద్వారం దుర్గాప్రసాదరావు: వయోలిన్; 10.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

1.10 తెలుగుపాట, చిత్రతరంగిణి; 2.10 ఎమ్ గోపాలాచారి: గానం; 3.00 హైదరాబాదు వలె, 4.00 ప్రసార సమాప్తి

ప్రసారము III

5.30 బుర్రకథ కళాకారులు; 6.25 యువవాణి; 9.15 లలిత సంగీతం; 9.30 మామిడి సంస్కృతిచే కథాకాలక్షేపం; 10.30 ప్రసార సమాప్తి.

ఋతుక్రమం అలస్యమైతే ?
విశ్వసనీయమైన ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్లు" వాడండి
దేవిపిల్లు ముఖ్యంగా అలస్యమైన క్రమముగాకాక పోయిన బాధతోకూడిన లేక అగుపాయినబహిష్టుకు దేవిపిల్లు బాగుగ గుణమిచ్చును
ప్రతిపొలబొరపడు
FULL COURSE 28 TABLETS
HALF COURSE 14 TABLETS
SEENU & Co., MADRAS-21
స్టాకిస్టులు: సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, విజయవాడ-1.

అమూల్యమైన ప్రేమకు అపురూపమైన చిత్రీకరణ!
చూడండి!
శ్రీవెంకటరమణాలక్ష్మీ
జన్మజన్మల బంధం
ఈస్ట్‌మన్‌కలర్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: బి. చంద్రశేఖరరెడ్డి
సినీ లిలింస్

కేంద్రప్రభుత్వం అవార్డుతోపాటు, తెలుగు ప్రేక్షకుల ప్రశంసలందుకుంటూ అపూర్వకలెక్షన్లతో విజయయాత్ర సాగిస్తున్న సామాజిక రంగులచిత్రం!
ఆర్వీ ఎంటర్‌ప్రైజెస్ వారి
ఉయ్యమ్మోబయమేలు

నేడు ఉదయం ఆటతో ప్రారంభం!
చేగొండి హరిబాబు సమర్పించు గోపీకృష్ణా ఇంటర్నేషనల్ చిత్రం
చిలకమ్మ చెప్పింది
దర్శకత్వం ఈరంకి శర్మ
పర్యవేక్షణ కె. బాలచందర్
నిర్మాత చలసాని గోపి
లక్ష్మీకాంత్
లక్ష్మీ ఫిలింస్
Eeranki Arts
LAKSHMI PUBS
మాటలు: గణేశ్ పాత్రో సంగీతం: యమ్.యస్.విశ్వనాథన్ ఫొటోగ్రఫీ: బి.యస్.లోకనాథ్
నైజాం: గీతా ఫిలింస్; పశ్చిమగోదావరిజిల్లా: గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ పాలకొల్లు; మైసూరు, మంజునాథా కంబైన్స్.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: ఏ. రాఘవాచారి, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ - 520004, R. No. 3118/57.